

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 3 జూలై 2024 పేజీలు 8


# జిల్లా అభివృద్ధికి అన్ని శాకల...

# సమన్వయం మరువలేనిది

**జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్**








మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికిఅహర్నిశలు కృషి చేశాననిజడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అన్నారు.సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యుల కాలపరిమితి ముగిసిన కూడా ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారుల సమన్వయం ఎప్పటికీ అవసరం ఉంటుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విశేష కృషిచేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్దేశించి గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి ఇక ముందు తీసుకోవాల్సిన చర్యలు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రతి శాఖల వారీగా సమావేశాలు నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. పాలనయంత్రాంగం తరపున జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.నర్సంపేట శాసనసభ్యులుసునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ 05 సంవత్సరాల పదవి కాలంలో ఇటు అధికారులను అటు ప్రతిపక్షాన్నిగౌరవ సభ్యులను సమన్వయం చేసుకుంటూ మచ్చలేని నాయకురాలుగా ప్రజల మన్ననలను చూరగొన్నారని కొనియాడారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో విజయవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒక వేదికగా వాడుకుని గౌరవ సభ్యులువిజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారు నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తో మాట్లాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేశారన్నారు.


వివరాలు 3లో


# మున్సిపల్ అనుమతి లేకుండా ఇల్లు నిర్మాణం.

- నిబంధనలు పాటించని ఇంటి యజమాని.
- పట్టించుకోని మున్సిపల్ పాలకవర్గం, అధికారులు.
- వెంటనే చర్యలు తీసుకోకపోతే బిఎస్పి పార్టీ తరపున ఆందోళనలు చేస్తాం.



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహమ్మద్ షాబీర్ పాషా ఇంటి పక్కకు కొత్తపల్లి అశోక్ అనే వ్యక్తి మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా జి ప్లస్ వన్ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ కాకుండా ఇల్లు నిర్మాణం చేస్తున్నాడని సోమవారం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. పేదవాళ్లు ఇల్లు నిర్మిస్తే తీవ్రంగా స్పందించే మున్సిపల్ శాఖ అధికారులు, అనుమతులు లేకుండా నిర్మించే ఇల్లు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పట్టించుకోవడం లేదన్నారు. ఇట్టి విషయంలో స్థానిక కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ స్పందించడం లేదని, ఎందుకో తెలపాలన్నారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా సెట్ బ్యాక్ కాకుండా హుస్నాబాద్ ప్రజలందరూ ఇల్లు కట్టుకోవచ్చా అని మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ కనుమరుగయిందా అనే అనుమానం కలుగుతుందని, వెంటనే అధికారులు నిద్రలోనుండి తేరుకోవాలన్నారు. వెంటనే ఇట్టి ఇంటి నిర్మాణం విషయంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అధికారులకు అందజేశామన్నారు. ఈ విషయంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బీఎస్పీ పార్టీ తరపున తీవ్ర ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. వీరితో బిఎస్పి పార్టీ నాయకులు వేల్పుల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్ ఉన్నారు.

# ఆనాడు మంత్రి హరీష్ రావు

## జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేశారు.

**ఈనాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ ఇండ్లకు పట్టాలు ఇప్పించాలి.**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వరయోగుల మురళీధర్ స్వామి**



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని 40 మంది జర్నలిస్టులకు అప్పటి మంత్రి హరీష్ రావు 15 సెప్టెంబర్ 2021 రోజున నివేషణ స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఇట్టి స్థలం పరుపు బండతో ఉండి ఒక పెద్ద బొందలా ఉండగా అట్టి స్థలంలో 40 మంది జర్నలిస్టులం కలిసి మనిషికి 75 వేల రూపాయల చొప్పున వేసుకొని ఆ బొందను పూడ్చడం జరిగింది. అనంతరం ఇండ్ల నిర్మాణం పనులను అందరం జర్నలిస్టులు కలిసి కొబ్బరికాయలు కొట్టి మొదలు పెట్టాం.ఇండ్ల నిర్మాణం కూడా ప్రారంభమై పిల్లర్స్ దాక వచ్చాయి. ఈ ఇండ్లకు రెండుసార్లు ప్రభుత్వం కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించింది. మా జర్నలిస్టులమందరం కలిసి ఇప్పటికే దాదాపు 30 లక్షలు ఖర్చు పెట్టుకున్నాం. అప్పటి మంత్రి హరీష్ రావు 40 మంది జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వమని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఎలక్షన్ తర్వాత తప్పకుండా పట్టాలిస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారు. ఎలక్షన్లు అయ్యాయి, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కూడా గడిచింది ఇంతవరకు మా జర్నలిస్టుల విషయంలో ఎవరు స్పందించింది లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి మంత్రి హరీష్ రావు హుస్నాబాద్ జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేశాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈనాడు హుస్నాబాద్ జర్నలిస్టుల ఇండ్లకు పట్టాలు ఇప్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సిద్దిపేట్ జిల్లా తరపున కోరుతున్నాము.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్ష

**బొల్లారం సిఐ గంగాధర్**



జిన్నారం మేజర్ న్యూస్:మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనికిల్లో పట్టుబడిన ఇద్దరికీ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయవాది ఒక రోజు జైలు శిక్ష విధించారని సిఐ గంగాధర్ పేర్కొన్నారు.గత రెండు రోజుల క్రితం బొల్లారంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా ఒకరోజు జైలు శిక్ష విధించగా వారిని మంగళవారం కంది జైలుకు తరలించినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.ఐపీసీ కొత్త చట్టాల ప్రకారం యువకులు, మాదక ద్రవ్యాలు,మత్తు పానీయాలకు అలవాటు పడితే కఠిన కేసులు పెట్టి శిక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు.

### జిల్లా అభివృద్ధికి అన్ని శాకల...

# సమన్వయం మరువలేనిది

**మొదటిపేజీ తరువాయి...** శాసనమండలి సభ్యులుసుభాష్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనేదిపదవికి విరమణ గాని సేవలకువిరమణ ఉండదని ప్రజల మధ్య పని చేస్తూ ఉంటేఎప్పుడో ఒకప్పుడు ప్రజలు మనకు అవకాశం కల్పిస్తారని నిరుత్సాహ పడద్దని భరోసా కల్పించారు సభ్యులుఈ 05 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించారని ఫోటో కాల్ లేకపోయినా కూడా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సహాయ సహకారాలు కావాలని వివరించారు.భవిష్యత్తులో

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.నారాయణఖేడ్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలు ఏదైనా ప్రభుత్వాలు మారిన పదవిలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి ప్రభుత్వ పాలసీలు కూడా మారుతూ ఉంటాయి. నేను కూడా మీకు లాగే జడ్పిటిసి ఎంపీపీ పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉంటే ప్రజలు శాసనసభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.మా టర్మ్ అయిపోయిందని చింతనతో ఉండకుండా కొత్త బాడీ వచ్చేవరకు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలోప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకునిఈ ఐదు సంవత్సరాల కాలంలోగౌరవ సభ్యులుమచ్చలేని నాయకులుగా సేవ చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు.అంతకుముందు వైద్య ఆరోగ్య,వ్యవసాయం,విద్యా విభాగం,పశుసంవర్ధక, విద్యుత్ తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.అనంతరం పదవీ విరమణ పొందిన సభ్యులకు జిల్లా పరిషత్ తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులను గౌరవప్రదంగా పూలబోకేలు శాలువాలతోపూల బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జడ్పిటిసిలు,ఎంపీపీలు
ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో గత 12 సంవత్సరాల నుండి విధులు నిర్వహించి ఇటీవలే జరిగిన బదిలీలో వేరే ఇతర పాఠశాలకు బదిలీ కాబడిన 15 మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలను ఘనంగా సన్మానించారు. . పాఠశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ మధుమోహన్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది....

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఉపాధ్యాయుల బదిలీలు సహజమెనని వారు వేరే ఏ ఇతర పాఠశాల లకు వెళ్లిన వారు క్రమశిక్షణతో కూడిన విద్యను అంది ంచాలని ఆయన కోరారు బదిలీపై విద్యార్థుల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను వారు పాఠశాలకు మరియు విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడుతూ ఉపాద్యాయ వృత్తి ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే భాగ్యం దక్కుతుందని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. గత 12 సంవత్సరాలనుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందజేసినారు అని వారి సేవలను కొనియాడారు ఉపాధ్యాయ వృత్తి గొప్పదని సమాజంలో ఉపాధ్యాయుని ఉన్న గౌరవము వేరే ఏ ఇతర ఉద్యోగులకు ఉండదని ఆయన అన్నారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నారు.బదిలీపై వేరే ఇతర పాఠశాల వెళ్లిన ఉపాధ్యాయులు బూర్ల లింగం, విజయకుమార్ వనజాక్షి, లక్ష్మికాంతం ప్రభు ,స్టెల్లా జయలక్ష్మి, మాధవి రామానుజన్ చంద్రకాంత్ దేవుల భద్రయ్య పి.ఈ టి మధుసూదన్ లను న్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ మల్లారెడ్డి, రాజేందర్రెడ్డీ కొండల్ రెడ్డి ,సంతోషి మేడం, కృష్ణవేణి, సందీప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి

## మహోన్నత, ఉత్తమ, కఠిన సేవ , సేవ పతకాలకు ఎంపిక



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తెలంగాణ రాష్ట్ర సౌర్య, మహోన్నత, ఉత్తమ, కఠిన సేవ , సేవ పతకాలకు ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకం పొందిన మెదక్ జిల్లా సిబ్బందిని అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ రివార్డులు, అవార్డులు సేవా పథకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సేవా పథకం పొందిన అధికారుల వివరాలు బి.మల్లప్ప ఏఎస్ఐ తూప్రాన్ పి.ఎస్ సేవా పథకం.యం.డి.ఒమర్ హెడ్ కానిస్టేబుల్ తూప్రాన్ పి.ఎస్ సేవా పథకం .డి.పోచయ్య హెడ్ కానిస్టేబుల్ నార్సింగి పి.ఎస్ సేవా పథకం

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు బైకు దొంగల అరెస్టు

– 12 బైకులు స్వాధీనం
మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి




తూప్రాన్ మేజర్ న్యూస్.తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో ఇద్దరు బైక్ దొంగలను ఇండ్ల వద్ద, దుకాణాల ముందు పార్కింగ్ చేసి ఉన్న మోటర్ సైకిల్లే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 12 బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి సోమవారం తూప్రాన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తూప్రాన్ సమీపంలోగల పోతరాజు పల్లి కమాన్ వద్ద సోమవారం అనుమానాస్పదంగా మోటర్ సైకిల్ పై వెళుతున్న వర్గల్ మండలం మక్త మైలారం గ్రామానికి చెందిన బూరుగుపల్లి స్వామి (35), బూరుగుపల్లి మల్లేష్ (38) అనే ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా ఈ బైకుల దొంగతనాల విషయం బయటపడిందని ఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న పన్నెండు బైకుల్లో మూడు తూప్రాన్ పోలీస్ స్టేషన్ రెండు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ రెండు కుక్ నూరుపల్లి, పోలీస్ స్టేషన్, ఒకటి ములుగు పోలీస్ స్టేషన్ మరొకటి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేసిన దొంగతనాలకు సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో చోరీకి గురైన బైకులు ఇంత పెద్దసంఖ్యలో రికవరీ కావడం ఇదే మొదటి సారని ఎస్పీ తెలిపారు. బైకుల దొంగతనాన్ని చేదించడంలో చాకచక్యంగా కృషి చేసిన తూప్రాన్ ఎస్సైలు శివానందం, యాదగిరి, కానిస్టేబుల్ సురేష్ కృష్ణ నాగేందర్ బాబు లను ఎస్పీ అభినందించారు. పాత బైకులను విక్రయిస్తున్న షాపులపై ప్రత్యేక నిఘాను పెడతామని, సరైన కాగితాలు లేకుండా బైక్ లను కొనుగోలు చేసిన అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. బైకుల నెంబరు ప్లేట్లు ట్యాంపరింగ్ చేసి రోడ్లపై తిరిగే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో స్థానిక డిఎస్పి వెంకట్ రెడ్డి సిఐ రంగకృష్ణ, ఎస్సై-2 యాదగిరి పాల్గొన్నారు.

# భారతీయ న్యాయ సంహితపై అవగాహన కార్యక్రమం

న్యాయవాది కిరణ్ కుమార్.




హుస్నాబాద్, మేజర్ న్యూస్ : మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో భాగమైన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం హుస్నాబాద్ టిఎస్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకి భారతీయ న్యాయ సంహితలో గల సెక్షన్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బారతీయ న్యాయ సంహితలో గల సెక్షన్ల గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్క ఆడపిల్ల సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని, సైబర్, సామాజిక నేరాల పట్ల అవగాహన ఏర్పడాలని, ఏమైనా కఠిన పరిస్థితులు ఎదురైతే మహిళలు 181 మహిళా హెల్ప్ లైన్ ను, పిల్లలు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. భారతీయ న్యాయ సంహితలో వున్న సెక్షన్ల పరంగా కఠినమైన శిక్షలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ వాసవి, మండల అడ్వకేట్ బాకం సంపత్ కుమార్,హుస్నాబాద్ పాఠశాల ప్రిన్సిపాల్ దండబోయిన అన్నపూర్ణ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ లు లావణ్య,పద్మ, పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# పదవి విరమణ నర్సింలుకు ఘనంగా సన్మానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేయుచున్నటువంటి మ్యాకం నర్సింలు పదవి విరమణ కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి ఏ.జగదీష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అధితులుగా సంగారెడ్డి జల్లా టీ.ఎన్జీ.వోస్ అధ్యక్షులు మరియు ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఎం.డి.జావీద్ అలీ వారి కార్యదర్శి వేల్పూరు రవి అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్ మరియు తెలంగాణ రాష్ట్ర వసతిగృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హష్మీ హాజరై ఘనంగా సన్మానించి మెమొంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలి



కొండపాక మేజర్ న్యూస్ : నిరుద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కొండపాక మండల తాసిల్దార్ కార్యాలయం ముందు బీజేవైఎం మండల అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు మాట్లాడుతూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య తీరుస్తానని గద్దెనెక్కి ఆరు నెలలు గడిచిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే మన చందనంగా నిరుద్యోగం పట్టించుకున్న పాపాన పోలేరని చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి మేఘ డీఎస్సీని త్వరలో ప్రకటించాలని అదేవిధంగా గ్రూప్ 1,2,3, పోస్టల్ పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గత డీఎస్సీ ని రద్దుచేసి ఉపాధ్యాయ ఖాళీలలో పరిగణలోకి తీసుకొని తిరిగి డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు అనంతరం స్థానిక తహసిల్దార్ దిలీప్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు

హిందువులను కించపరిస్తే ఖబర్దార్..... రాష్ట్ర కాంగ్రెస్ జాతీయ ముఖ్యనేత రాహుల్ గాంధీ సోమవారం పార్లమెంటు సాక్షిగా హిందువులను హింసించే విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని కొండపాక మండల పార్టీ బిజెపి అధ్యక్షులు నీల సత్యం అన్నారు మంగళవారం కొండపాక మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు హిందువులను కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు పార్లమెంటు సాక్షిగా యావత్ హిందువుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకులకే వర్తిస్తుందని మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం ఉపాధ్యక్షులు శ్రీకాంత్ నీలవేణి బిక్షపతి నారాయణ రెడ్డి రాజు అనిల్ నీల వెంకటేష్ రాకేష్ మధు మహేందర్ వివిధ మో ర్చల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రషర్ల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలి

## ఎమ్మార్వో ను కలిసి వినతి పత్రం అందజేసిన మాదారం గ్రామస్తులు విచారణకు ఆదేశించిన ఆర్డీవో వసంతకుమారి



జిన్నారం మేజర్ న్యూస్:మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కంకర క్రషర్,క్వారీలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ జిన్నారం ఎమ్మార్వో భిక్షపతిని మాదారం గ్రామస్తులు మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామానికి కూతవేటు దూరంలోనే కంకర క్రషర్లు, క్వారీలు ఏర్పాటు చేయడం తో అనేక రకాలుగా ఆస్తి నష్టం జరుగుతూ వాయు కాలుష్యం తో పాటు,ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు అధికారుల ముందు వాపోయారు. ఈ వ్యవహారంపై వెంటనే స్పందించిన ఆర్డీవో వసంతకుమారి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీటింగ్లో ఆయన మాట్లాడుతూ టి వై జె ఎఫ్ సభ్యులు ఉద్యమం చేయడం ద్వారా, ఈ సంస్థలో సభ్యత్వం ఉన్న పాత్రికేయులకు ప్రైవేట్ స్కూళ్లలో కేవలం 50% ఫీజులతో చదువుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయించారు, కార్పొరేట్ సంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని, అందుకే టి వై జె ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజుల పైన ఉద్యమం చేసి 50% ఫీజుకు సభ్యులకు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేశామని, రాబోయే రోజుల్లో టి వై జె ఎఫ్ సభ్యులకు కార్పస్ పండు ఏర్పాటు చేసి ఏలాంటి వడ్డీలు లేకుండా లక్ష నుండి సుమారు రెండు లక్షల వరకు రుణాలు, ఇళ్ల స్థలాలు, అక్కడేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని, అదేవిధంగా టీ వై జె ఎఫ్ సభ్యులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తానని, పదివేల మంది సభ్యులతో దూసుకుపోతున్న టీ వై జె ఎఫ్ సంస్థ నుండి నికార్సైన అయినా వార్తాపత్రికను ఏర్పాటుచేసి నెలసరి వేతనం ఇస్తానని తనువుల జితేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షేక్, ఆర్గనైజషన్ సెక్రెటరీ సత్యం, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ తాటికొండ వెంకటేశం, మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదనా చారి, మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మేంబర్ ప్రవీణ, నర్సాపూర్ ఇంచార్జ్ నారా చెరువు నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు జగ్గముకుందం, మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవయ్య మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం గణేష్ కుమార్ మెదక్ జిల్లా కోశాధికారి బోయిని సత్యనారాయణ మండల్ అధ్యక్షుడు లక్ష్మణ్ రాజు అనంత గౌడ్ లింగా గౌడ్ పాపన్నపేట దక్షుడు మొదటి కృష్ణ అందోల్ నియోజకవర్గం అధ్యక్షుడు బి రాజు యూనియన్ సభ్యులు సద్దాం హుస్సేన్ సంగమేశ్వర్ శ్రీధర్ గౌడ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# టీమిండియాకు ప్రతిభ విద్యానికేత స్కూల్ జేజేలు



జిన్నారం మేజర్ న్యూస్:టీ20 ప్రపంచ కప్‌లో 17 ఏళ్ల తర్వాత చాంపియన్‌గా నిలిచిన భారత్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం జిన్నారం కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో విద్యార్థులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ టీమిండియా జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీ నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. భారత ఆటగాళ్లపై పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ విజయం150 కోట్ల భారతీయులదని ప్రశంసించారు. జయహో భారత్ అంటూ కీర్తించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ప్రతాప్ రెడ్డి

## మృతుని కుటుంబానికి 2 లక్షల చెక్కు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జక్కుల అనిల్ భార్య జక్కుల మమత గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్కును వారి భర్త జక్కుల అనిల్ కు వంటేరు ప్రతాపరెడ్డి చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల చెక్కులు అందించారు ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి పాటు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, తెలంగాణ జాగృతి నాయకులు అనంతుల ప్రశాంత్, రైతు బంధు మాజీ కోఆర్డినేటర్ రాగాల దుర్గయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జక్కుల మమత చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని వారికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండగా ఇన్సూరెన్స్ చెక్కు రెండు లక్షల రూపాయలను వారి కుటుంబానికి అందించడం జరిగిందని కార్యకర్తలలో కంటికి రెప్పలా కాపాడుకునే ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని వారు పేర్కొన్నారు దేశంలో ఏ పార్టీలో లేనివిధంగా కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు 2 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించడం పట్ల పార్టీ కార్యకర్తల కుటుంబాల అందరిని కాపాడుకుంటున్నామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన ఆపదలో భాగస్వాములై పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు తెలంగాణ ప్రజలకు కేసీఆర్ఏ శ్రీరామరక్ష అని, కెసిఆర్ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి కచ్చితంగా ఆ పథకాలన్నీ యధావిధిగా అమలు చేయాలని అన్నారు. అమలు చేయని పక్షంలో ప్రజల పక్షాన ఉంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బైరెడ్డి రాధా కిషన్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, సీనియర్ నాయకులు మల్లమారి రవీందర్, దోమల ఎల్లం, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, దొమ్మాట లక్ష్మారెడ్డి, దొమ్మట మహిపాల్ రెడ్డి, ఓఆ. అహ్మద్, ఎలుక రాజిరెడ్డి,రాముల యాదగిరి,కోడెల మల్లేశం, గుండెల్లి ఆంజనేయులు, సింగటం రాములు,జగపతి యాదగిరి, చిక్కుడు భాను,చిన్నెల్లి అంజి, ముడికే నరేష్, సీత కనకయ్య, గుండేళ్ళి కర్ణకార్, మేర్గు శివ , పల్లె బాబు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు గ్రామాలలో బూత్ స్థాయి వరకు అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి కార్యవర్గ సమావేశం లో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బూత్ స్థాయి వరకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరు కూడా అమ్మ పేరుతో చెట్టును ఎలా నాటాలో ప్రజలకు బిజెపి నాయకులు కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్.. శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. విజయ్ కుమార్ గంగారెడ్డి.. సురేందర్ విట్టల్ రాజు సుభాష్ తదితరులు పాల్గొన్నారు..

## మిషన్ భగీరథ నీటి పన్నులు రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా




హుస్నాబాద్, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తీసుకొని వచ్చిన మిషన్ భగీరథ ఉచిత నీటి కనెక్షన్ కు పన్నులు వసూలు చేయడంపై బిఆర్ఎస్,బీఎస్పీ, బిజెపి నాయకులు, మహిళలు నిరసన తెలియజేస్తూ, నీటి పన్నులు వెంటనే రద్దు చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారంలో ఉండగా మిషన్ భగీరథ నల్ల బిల్లులు ఎప్పుడూ వసూలు చేయలేదని, నీటి కనెక్షన్లు కూడా ఉచితంగా ఇచ్చారన్నారు.ఇట్టి కనెక్షన్లు ఇచ్చి దాదాపు 7 ఏళ్ళు అవుతుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నీటి పన్ను బిల్లు కట్టాలంటున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మిషన్ భగీరథ నీటిని ఉచితంగా అందించాలని కోరాలన్నారు. మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రజలపై భారం పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికార నియోజకవర్గ ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిజెపి నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం నీలం మధు ముదిరాజ్





గుమ్మడిదల మేజర్ న్యూస్: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షినియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆంజనేయులు,సుధాకర్ గార్లు ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో తిరుమలవాస్, బాల్ రాజ్,మల్లేష్,గోపాల్,మహేష్,శ్రీనివాస్,బిక్షపతి రెడ్డి,యాదగిరి,నాగరాజు, వెంకటేశ్,సురేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భవిష్యత్తు ప్రభుత్వాల బాధ్యత

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఏ మూల ఏం జరుగుతుందో ప్రభుత్వానికి ప్రపంచానికి తెలియజేసేది కేవలం జర్నలిస్టులేనని వారి బాధ్యత ప్రభుత్వాలదేనని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ గోవర్ధన్ రెడ్డి అన్నారు జర్నలిస్టులు అవి రామ శ్రమ కృషి వల్లనే వారు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి పొందవలసిన ప్రయోజనాలు మాత్రమే అంతంత మాత్రమే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టుల పట్ల సానుభూతి చూపించి ఇండ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టులకు ఆరోగ్య భీమా తో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వర్తించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు అక్రమాలపై ప్రశ్నిస్తున్న జర్నలిస్టుల పైన ఇసుక మట్టి మాఫియాలదాడులు అధికమయ్యాయని నూతన చట్టాలను అమలు చేసి వాటి ద్వారా మాఫియాలపై శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు జర్నలిస్టుల పిల్లలకు ఉన్నత విద్యా విషయంలో కొంత ఆర్థిక సాయం అందించేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టుల కనీస అవసరాల విషయంలో ప్రభుత్వం ఎంతైనా కొంత విధంగా ఆదుకొని వారికి అండగా నిలవాలని అన్నారు

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థి అవగాహన

### తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్రారెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లిలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల బిసి వెల్ఫేర్ నర్సాపూర్ పాఠశాలలో విద్యార్థినీలకు, ఉపాధ్యాయ ముఖ్య అతిథిగా హాజరై ఆర్డీవో జయ చంద్రారెడ్డి బృందానికి ఇరువురికి వేరు వేరుగా సమావేశ పరిచి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు వ్యసనాల పై యువత, వారి తల్లి తండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కౌన్సిలింగ్ ఏర్పాటుచేసి, యువత డ్రగ్స్ కు అలవాటు కాకుండా, దానిని మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన సూచనలు, మేలుకవలను సూచిస్తున్న మధ్య యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, వారి కెరీర్ పై దృష్టి పెట్టాల్సిందని సూచించగా పిల్లలు, ఉపాధ్యాయ బృందం నుండి మంచి రెస్పాన్స్ విద్యార్థి విద్యార్థులకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## మా జీతాలు చెల్లించరా..!

- రొడెక్కిన గ్రామ పంచాయతీ కార్మికులు..
- వేతనాలు రాక కార్మికుల ఇబ్బందులు
- ఇంటింటి కి తిరుగుతూ భిక్షాటన షురూ..
- ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని వేడుకోలు..



జగదేవపూర్,మేజర్ న్యూస్ : పంచాయతీలో అపరిశుభ్రతను తొలగించే వారి జీవితాల్లో మాత్రం ఇప్పటికి ఇబ్బందులే నెలకొన్నాయి. చాలీచాలని వేతనాలతో కఠిన పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు బతికేడుస్తున్నారు. చేసిన పనికి వేతనాలు ఇవ్వకపోవడం సరిగ్గా జీతాలు రాకపోవడంతో చేసేదేం లేక బిక్షాటన షురూ చేశారు. ఈ సంఘటన జగదేవ్ పూర్ మండలంలో మంగళవారం నెలకొన్నది. చాలీ.. చాలని జీతాలతో పని చేసే గ్రామ పంచాయతీ కార్మికులు వారికి సుమారుగా మూడు నెలల గడుస్తున్నా జీతాలు రాకపోవడంతో వారంతా ఏకమై ఇక చేసేది ఏమి బిక్షాటన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని మునిగడప, పలుగు గడ్డ, తదితర గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు రావడం తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదు.గత మూడు నెలలు గడుస్తున్నా తరుణంలో వారంతా ఏకమై బిక్షాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ వారికి నెలలు గడుస్తున్నా వేతనాలు లేక కుటుంబం నడవలేని స్థితిలో ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వేతనాలు లేకపోవడంతో విధులను నిర్వహిస్తునే వారి కుటుంబాన్ని పోషించుకోవడానికి అప్పులు చేసి మరీ వారి కుటుంబాలను పోషించుకుంటున్నామని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలకు సంబంధించిన నిధులను విడుదల చేసి వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని కోరుతున్నారు. వారిలో లింగవ్వ, కిష్టమ్మ, పుషమ్మ, దేవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


## పొన్నాల గ్రామ వాసికి డాక్టరేట్

–ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో డాక్టర్ అందుకున్న కానుగంటి ప్రభాకర్



సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో రీసెర్చ్ ఆఫ్ ఎక్స్పరిమెంట్ ఇన్వెస్టిగేషన్ క్యారెక్టర్జషన్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ కుమారిన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను సిద్దిపేట అర్బన్ మండలం, పొన్నాల గ్రామానికి చెందిన కానుగంటి నారాయణ, కనకవ్వ ల కుమారుడు ప్రభాకర్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలోని సన్రైజ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డాక్టర్. దేవేష్ కుమార్ పర్యవేక్షణలో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభాకర్ హైదరాబాద్ లోని న్యూ ల్యాండ్ లేబరేటరీ స్ లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగంలో సీనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా అతను డాక్టరేట్ పొందడం పట్ల సహచర ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## బీజేపీకి గుడ్ బై చెప్పిన విజయలక్ష్మి రెడ్డి



చేర్యాల:మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ)నుండి వైదొలుగుతున్నట్లు జిల్లా బిజెపి కార్యదర్శి రేకులపల్లి విజయలక్ష్మి రెడ్డి బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపింది.. అనంతరం జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో మంగళ వారం రోజున తీర్థంపుచ్చుకున్నట్లు తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా బీజేపీలో ఉంటూ పలు మండలాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న విజయలక్ష్మి రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన చిత్తశుద్ధితో పని చేస్తానని పేర్కొన్నారు.

సూర్య

బుధవారం 3
జూలై 2024

# మహిళల రక్షణ చట్టాల పై, అవగాహన కలిగి ఉండాలి

## : జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సెక్రటరి, సీనియర్ జడ్జి రమేశ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా న్యాయ సేవాదికర సంస్థ , జిల్లా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మహిళ సాధికారత కేంద్రం భేటీ బచావో- భేటీ పడావో న్యాయ చట్టాల పై సంయుక్త అవగాహన కార్యక్రమం మంగళవారం సాయి రిషి వొకేషనల్ కాలేజ్, దౌల్తాబాద్ లో నిర్వహించారు . కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సెక్రటరి, సీనియర్ జడ్జి రమేశ్ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రత్నం కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భముగా సీనియర్ జడ్జి రమేశ్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ ఎన్నో విజయాలు సాదిస్తున్నారని, మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రతి అమ్మాయి చదువు ద్వారా మీ లక్ష్యాలను ఛేదించే వరకు శ్రమించాలని అన్నారు . సమాజంలోని అంశాల పైన, మహిళల రక్షణ చట్టాల పై, అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థికి ఎంతో మంచి భవిష్యత్తు ఉందని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అరికట్టాలని, సమస్యలకి ఎప్పుడు భయ పడకూడదని, భవిష్యత్తులో ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు . ఏదైనా న్యాయ పరమైన సమస్యకి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు .అదేవిధంగా మూడు కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినీయం చట్టాలను గురించి వివరించారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రత్నం మాట్లాడుతూ , 18సం,,ల లోపు బాలలు అందరు కూడా పిల్లలే అని, బాలల హక్కుల



పై అవగాహనా కలిగి ఉండాలని, అలాగే బాల్య వివాహాలు ,బాల్య వివాహ నిషేధ చట్టం గురించి తెలియచేశారు, బాలల అక్రమా రవాణా, మాదక ద్రవ్యాలు, వంటి అంశాలపై అవగాహన కలిగి వుండాలని, బాలలకు ఎలాంటి సమస్యలు వచ్చినా 1098 చైల్డ్ లైన్ కి ఫోన్ చేయవచ్చని అన్నారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ పల్లవి మాట్లాడుతూ ఆడపిల్లలు తప్పని సరిగా చదువు కోవాలని, ఆడపిల్లలకి చదువు అనేది అన్ని సమస్యలకి పరిష్కారం అని, చదువుకున్న వారికి ఉద్యోగనీ తో పాటు ఎంతో గౌరవం ఉంటుందని, ,హెల్ప్ లైన్ నంబర్స్ ని ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ దుర్గయ్య, కలశాల ప్రిన్సిపాల్ స్వామి, జిఎస్ యాదగిరి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ గాన కోకిల పురస్కారం కొరకు దరఖాస్తుల ఆహ్వానం.



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యమ గాయకులను తమ సంస్థ తరఫున సత్కరించే కార్యక్రమం చేపట్టినట్లు పీపుల్స్ మూమెంట్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర తెలంగాణకు చెందిన 30 మంది సీనియర్ గాయకులను ఉద్యమ గాన కోకిల బిరుదుతో పాటు, పురస్కారం అందించనున్నామని తెలిపారు. అర్హులైన గాయకులు ఈ పురస్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ పురస్కారం కి అర్హతలు 40 సంవత్సరాలు పైబడి ఉండాలని, సమాజాన్ని తన పాటలతో ప్రభావితం చేసిన వారు, ఉత్తర తెలంగాణ కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు మాత్రమేన్నారు. దరఖాస్తుదారులు ప్రోగ్రాంలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్స్, ఫోటోలు, సర్టిఫికెట్లు 94417 97207 నెంబరుకి వాట్సాప్ ద్వారా పంపించాలని, ఈ నెల 5 వ తేదీ దరఖాస్తు చేసుకోవాల్సిన చివరి తేదీ అని, కార్యక్రమం నిర్వహించు తేదీ,ఈ నెల 12 న అని, కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ వేదిక అని తెలియజేశారు.

# పోషక అభియాన్ మేళ జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; జిల్లాలోనే 1504 అన్ని అంగన్వాడీ కేంద్రాలలో 0-5 సంవత్సరాల పిల్లల పోషక స్థితి నిర్ధారణ చేయడానికి పిల్లల బరువు ఎత్తు మేళ వృద్ధి మేళ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు మంగళవారం కాశీపూర్ ,నిజాంపూర్ అంగన్వాడి సెంటర్లలో జరుగుతున్న వృద్ధి మేళ కార్యక్రమానికి ఆమె హాజరైనారు . ఈ సందర్భముగా జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా ,పిల్లల బరువు ఎత్తు మేళ వృద్ధి మేళ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . పిల్లల బరువులు, ఎత్తులు, గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రం గా గ్రామపంచాయతీ కార్యాలయం హెల్త్ సబ్ సెంటర్ కమ్యూనిటీ సెంటర్ ఏదైనా అనువైన ప్రదేశంలో నిర్వహించాలని అన్నారు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు, వయసుకు తగ్గ బరువు లేని పిల్లలు, వయసుకు తగ్గ ఎత్తులేని పిల్లలను గుర్తించడం జరుగుతుందని అన్నారు . పిల్లల యొక్క బరువులు తూయడం , పిల్లల యొక్క ఎత్తులు కొలవడం తీయడం జరిగింది బరువులు ఎత్తులు కచ్చితంగా కరెక్ట్ గా తీసి అప్లికేషన్ లో అనే లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. దీనివల్ల , పిల్లలను గుర్తించడం జరుగుతుందని , గుర్తించిన పిల్లలకు కార్యక్రమంలో చేర్చి వారికి అదనపు ఆహారం అందించి , వారిని సాధారణ స్థితిలోనికి తేవడానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోషక అభియాన్ .సౌమ్య సూపర్వైజర్ విశ్వనీత ఉమా,పిల్లల తల్లిదండ్రులు ,మాజీ సర్పంచ్, సభ్యులు , పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, వెల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో అభివృద్ధి పథంలో పటాన్ చెరు మండలం

- పటాన్ చెరు ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి
- ఎంపిటీసి లకు, తాజా మాజీ సర్పంచ్ లకు సన్మానించిన ఎంపీపీ



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; తన ఐదేళ్ల పదవి కాలంలో పటాన్ చెరు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా శాయశక్తులా కృషి చేశానని పటాన్ చెరు ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీగా గెలిచినప్పుడు తాను పుట్టి పెరిగిన భానూర్ గ్రామం తప్పా ఏదీ తెలియదని, ఐదేళ్లుగా ఎంపీపీగా ఎన్నో గ్రామాల్లో పర్యటించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో, సలహాల సూచనలతో పటాన్ చెరు మండలాన్ని సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. లక్షల్లో జీతాలిచ్చే కార్పొరేట్ సంస్థ ఉద్యోగాన్ని వదులుకుని పది వేల వేతనం ఉన్న జడ్పీటీసీకి పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేసి ప్రజా సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పటాన్ చెరు మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు. రాజకీయాల్లోకి రాకముందు లక్షా యాభై వేల వేతనం ఉన్న కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకుని జడ్పీటీసీగా గెలిచి పదివేల వేతనం తీసుకుంటే చాలా మంది డిమోషన్ తీసుకున్నావా అని జోక్ చేశారని గుర్తు చేశారు. జడ్పీటీసీగా ప్రజా సమస్యలపై సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అటు అభివృద్ధిలో, ఇటు ప్రజా సేవలో పాలుపంచుకోవడం అనందంగా ఉందన్నారు. రాజకీయంలోకి వచ్చిన ఐదేళ్లలో స్పష్టమైన తెలుగు మాట్లాడడం నేర్చుకున్నానని చెప్పారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, పటాన్ చెరు సుప్రజ వెంకట్ రెడ్డి, అమీన్ పూర్ జడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ తో పాటు ఎంపీటీసీలను, తాజా మాజీ సర్పంచ్ లను ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించి బుద్ధుని విగ్రహాన్ని అందజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులంతా కలిసి ఎంపీపీ సుష్మాశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రానికి చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు సాంబరాజు హరికిషన్ వ్యవసాయ క్షేత్రంలో సాంబరాజు ప్రమీల ఆధ్వర్యంలో వారి మనుమడు సాయి సంప్రీత్ కుటుంబ సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మొదటి వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పానుగంటి తిరుపతయ్యల వైదిక నిర్వహణలో అర్చకులు అర్చనలు అభిషేకాలు పూర్ణహూతి తదితర కార్యక్రమాలను శాస్త్రోపకంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమ డస్ట్ పొల్యూషన్‌తో స్థానికుల ఆందోళన

## చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ నుంచి వెలువడుతున్న డస్ట్ పొల్యూషన్ తో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వి బాండ్, వాల్యూ ప్యాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిబంధనలకు విరుద్ధంగా వాతావరణంలోకి డస్ట్ పొల్యూషన్ విడుదల చేస్తుండడంతో స్థానికంగా నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వాపోతున్నారు.పరిశ్రమ నుంచి వెలబడుతున్న దుమ్ము, ధూళి గాలిలో చేరి వాతావరణం పూర్తిగా కాలుష్యము గా మారుతుందని చెబుతున్నారు. దీంతో శ్వాస సంబంధిత వ్యాధులు, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పరిశ్రమపై పిసిబి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, పరిశ్రమ తీరుపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హైదరాబాద్ 38వ సెయిలింగ్ వీక్ భారత దేశ క్యాలెండర్‌లో ల్యాండ్ మార్క్

## వేడుకగా ప్రారంభమైన 38 వ హైదరాబాద్ సైలింగ్ వీక్








ఆల్వాల్, మేజర్ న్యూస్ : 38వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్ మంగళ వారం ఘనముగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ వేడుక లో ప్రారంభ వేడుకలో లెఫ్టినెంట్ జనరల్ జె. ఎస్. సిదానా,ఏ.వి. ఎస్ ఎమ్., డీ. జి . ఈ. ఎమ్. ఈ.,. సీనియర్ కల్నల్ కమాండెంట్, ప్యాట్రన్ ఈ ఎమ్ ఈ సెయిలింగ్ అసోసియేషన్. ఈ సంవత్సరం ఈవెంట్ అసోసియేషన్ మరియు ప్రెసిడెంట్ లేజర్ క్లాస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేతృఎత్వంలో ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఏడాది హైదరాబాద్ సెయిలింగ్ వీక్ సెయిలింగ్ ప్రతిభకు, క్రీడాస్ఫూర్తికి పోటీగా నిలిచింది. భారతదేశానికి వై ఏ. ఐ.,ర్యాంకింగ్ ఈవెంట్గా పనిచేస్తుందని మరియు ఐ. ఎల్. సి. ఏ.,7,6,4, బాలూరు, బాలికలు 470 క్లాస్ తో సహాపలు తరగతుల్లో పోటీలను కలిగి ఉంది. లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే వై ఎస్. ఎమ్., కమాండెంట్ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ.,. , కల్నల్ కమాండెంట్ కార్ప్స్ ఆఫ్ ఈ. ఎమ్. ఈ., కమాండర్ ఈ ఎమ్ ఈ., సెయిలింగ్ చారిత్రాత్మకంగా, ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ 15 సంవత్సరాలలో మొదటిసారిగా అంతర్జాతీయ మెజరర్స్ క్లినిక్, అంతర్జాతీయ న్యాయమూర్తుల సెమినార్ను కూడా నిర్వహించబడింది. సెయిలింగ్ పోటీలలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాలను కొనసాగించడానికి, ప్రతిభను పెంపొందించడానికి ఈవెంట్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ సంవత్సరం బహుళ-తరగతి రెగట్టా యొక్క వునరుజ్జీవనాన్ని కూడా సూచిస్తుంది, ఇవి సెయిలింగ్ ఔత్సాహికుల యొక్క విభిన్న శ్రేణిని ఒకచోట చేర్చి, భారతదేశంలో పెరుగుతున్న ప్రజాదరణ మరియు పోటీ స్ఫూర్తికి దోహదం చేస్తాయి. పూర్వగామి ఈవెంట్లలో సమగ్ర పవర్బోట్ కోర్సులు మరియు దేశం నలుమూలల నుండి వచ్చిన ఎన్. సి. సి., క్యాడెట్ నావికుల కోసం వై ఏ. ఐ., కోచింగ్ క్యాంప్ ఉన్నాయి, ఇది ఈవెంట్ యొక్క సమగ్ర నివేదిక.

# శృంగేరి మఠంలో అయ్యదేవర పురుషోత్తమరావు జయంతి కార్యక్రమం నివాళులు అర్పించిన నటులు, కవులు, కళాకారులు

## అభివన శ్రీ కృష్ణుడు అయ్యదేవర అని కొనియాడిన వక్తలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుప్రసిద్ధ రంగస్థల నటుడు అయ్యదేవర పురుషోత్తమరావు జయంతి సందర్భంగా అలకాపురి శృంగేరి మఠంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలెం కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. శ్రీరంగాచార్య ప్రసంగిస్తు అయ్యదేవర పురుషోత్తమరావు అభినవ శ్రీ కృష్టుడని, వెయ్యి పర్యాయాలు వారు రంగస్థలంలో శ్రీ కృష్ణుడుగా నటించారని, నాటకరంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు. సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు తన ప్రసంగంలో అయ్యదేవర పురుషోత్తమరావు నటుడు మాత్రమే కాదని, మంచి రచయిత అని, వారు రచించిన మర్యాద పురుషోత్తమ పేరిట రచించిన రామాయణ కావ్యము, శ్రీ కృష్ణ దేవరాయలు కావ్యము, పాఠకుల అభిమానాన్ని చూరగొన్నాయని, భువన విజయం సాహిత్య కార్యక్రమంలో వారు అనేక పర్యాయాలు శ్రీ కృష్ణదేవరాయలుగా నటించారన్నారు. కార్యక్రమంలో పురాకృతి అధ్యక్షుడు పుట్రేవు నీలకంఠేశ్వరరావు, ఆలయ ధర్మకర్త కె. శ్రీనివాస్, ఎర్రస్వామి చౌదరి, మాధవశర్మ, సామ శ్యాంప్రసాద్, నారపరాజు రామచంద్రరావు తదితరులు తమకు అయ్యదేవర పురుషోత్తమరావుతో ఉన్న అనుబంధాన్ని గర్తు చేసుకున్నారు. అయ్యదేవర పురుషోత్తమరావు కుమార్తె బసవరాజు విజయలక్ష్మి, మనుమడు బసవరాజు కిరణ్ కార్యక్రమానికి హాజరై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చోడేశ్వర నాట్య కళా



మండలి వారి ఆధ్వర్యంలో తిరుపతి వేంకట కవులు రచించిన పాండవోద్యోము నాటకంలో ముఖ్యమైన ఘట్టము శయన దృశ్యం ను ప్రదర్శించారు. ఈ నాటకంలో మహబూబ్‌నగర్‌కు చెందిన బంగారు పెద్ద వెంకటయ్య శ్రీ కృష్ణుడుగాను, అచ్యుతునిగా శివరామప్రసాద్, దుర్యోధనుడుగా బి నారాయణ స్వామి అర్జునుడుగా తమ పాత్రలను చక్కగా పోషించగా అడవి రాముడు హార్మోనియం సహకారాన్ని, పరమేశ్వర్ మేకప్‌ను అందించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి మల్లాది వెంకటరమణ చక్కగా నిర్వహించారని, మల్లాది శ్రీ సాయి హరీష్ తన సహకారాన్ని అందించారని వారు తెలిపారు.

# ఘనంగా బంగారు మైసమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : మంగళవారం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ విజయ దుర్గా సమేత బంగారం మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా కార్యసిద్ధి కలిగి విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, మహేష్, దొరబాబు, పి. కిషన్, రాము, రఘు, బాలస్వామి, వినోద్, ఎస్. సురేష్, సీసీ. సురేష్, సోఫాన్, రవి, మేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలు మనిషిని తరింప చేస్తాయి : కౌన్సిలర్ బుచ్చిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : తీర్థయాత్రలు మనిషిని తరింప చేస్తాయని, పారమార్ధికత వైపు మరలించేందుకు పుణ్య యాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయని కౌన్సిలర్ వనిత బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 19 వార్డ్ వనిత బుచ్చిరెడ్డి ఇందిరమ్మ కాలనీ కార్యకర్తలు, కాలనీ వాసులు కలిసి ముందుగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకొని తరువాత సాక్షి గణపతి, ఉమా మహేశ్వరం మహానంది, జోగులాంబ దర్శించుకోవడం జరిగింది. శ్రీశైల దేవస్థానం మహానంది దేవస్థానం అర్చకలతో బుచ్చి రెడ్డికి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.



# రియల్‌మీ సి63 స్మార్ట్ ఫోన్ విడుదల

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్‌మీ అనేది భారత యువతలో అత్యధిక పేరుగాంచిన బ్రాండ్. ఇది తాజాగా రియల్‌మీ సి63 లాంచ్‌ని ప్రకటించింది. ఇది వారి ఛాంపియన్ సిరీస్ ఒక అత్యాధునిక బ్రాండ్. రియల్‌మీ సి63 అనేది ఒక తక్కువ ధరకి లభించే స్మార్ట్ ఫోన్. ఇది ఈ విభాగంలో వేగన్ లెదర్ డిజైన్‌తో వస్తుంది. అది స్టైల్‌ని, మన్నిక ను అందిస్తుంది. రియల్‌మీ 63 45 వాట్స్ వేగవంతమైన ఛార్జింగ్‌తో వస్తుంది. అది వేగవంతమైన పవర్ అప్‌లను, తక్కువ డౌన్‌ని అందిస్తుంది. ఇది దృఢమైన 5000ఎంఏహెచ్ బ్యాటరీని, రోజంతా ఎక్కువ కాలం వాడేవారికి వాడటం ఎక్కువకాలం మన్నికను అందిస్తుంది. రియల్‌మీ సి63 ఫ్లాగ్‌షిప్ స్థాయి అనుభవంతో పాటు అధునిక ఫీచర్‌లను అనగా ఎయిర్ గెస్చర్స్, రెయిన్ వాటర్ స్మార్ట్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్‌ని, అత్యంత ప్రశంసలు పొందిన మినీ క్యాప్సూల్ 2.0ని అందిస్తుంది. రియల్‌మీ సి63 లెదర్ బ్లూ, జెడ్‌గ్రీన్ అనే రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది. ఒక స్టోరేజ్ రకంలో 8,999 రూపాయలకు 4.జిబి+128 జీబీలో అందుబాటులో ఉంటుంది. దీని అమ్మకాలు జులై 3 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ డాట్‌కామ్, ఫ్లిప్‌కార్డ్ ఇత ర ముఖ్య ఛానల్స్‌లో అందుబాటులో ఉంటుంది.

## ఘనంగా గోషామహల్‌లోని శ్రీమల్లయ్య పాక్షి మఠ్ శ్రీ ఉజలి మహంకాళి మాతా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కార్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీ మల్లయ్య పాక్షి మఠ్ శ్రీ ఉజలి మహంకాళి మాతా (ఐదు గుళ్లు) అమ్మవారి విగ్రహ ప్రతిష్ట దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో శ్రీఉజలి మహంకాళి మాతా దేవాలయ కమిటీ,గోషామహల్ ఆరె కటిక సూర్యవంశీ సంఘ్ కమిటీ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో తెల్లవారు జామున 5.01 గంటలకు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం,గణేష్ పూజా,హవనము,వరుణ పూజ,ఆ తర్వాత అమ్మవారికి సామూహిక కుంకుమార్చన,హారతి కార్యక్రమా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారి ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాలాజీకే బల్‌రామ్ తదితరులు అమ్మవారి ఆలయంకు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులందరికి అన్నదాన కార్యక్రమం జరిగింది.

## స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను తెరచిన బల్దియా అదనపు కమిషనర్ రాజేశ్వరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చుడిబజార్‌లోగల బల్దియా వార్డు ప్రక్కనగల హాల్‌లో మంగళవారం స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను బల్దియా అదనపు కమీషనర్ (ఏలక్షన్స్) రాజేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రక్రియలో బి.జె.పి. తరపున నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ తరపున రాజేష్, బి.ఎస్.పి. పార్టీ తరపున నందీష్‌లు ఉన్నారు.



జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆచార్య టి.గౌరీశంకర్ (తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ )కు జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.రావూరి భరద్వాజ పురస్కారాన్ని, డి.సురేఖామూర్తికి రావూరి కాంతమ్మ స్మారక సంగీత సేవా పురస్కారాన్ని ప్రదానం వేడుక ఈనెల 5న త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి.శేష శయనారెడ్డి, డా.జే,చెన్నయ్య, డా.ఈమని శివనాగిరెడ్డి, రావూరి వెంకట కోటేశ్వరరావు అతిథులుగా పాల్గొంటున్నారు. ఈమేరకు గుదిబండి వెంకటరెడ్డి 'జీవీఆర్' ఛైర్మెన్, వీవీరాఘువరెడ్డి ప్రధానకార్యదర్శి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరోగ్య మంత్రిని కలిసిన ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి నేతలు

- ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు తమకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలి
- జీవో నెంబర్ 1273 ద్వారా శిక్షణకు ఏర్పాట్లు చేయాలి
- తమపై జరుగుతున్న దాడులను, కేసులను అరికట్టాలి
- తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతల డిమాండ్






హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మినిస్టర్ కోటర్స్ లో తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతలు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం, విజ్ఞాన దర్శిని కన్వీనర్ రమేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి వేదిక నేతలు శంకర్ ముదిరాజ్, టి రమేష్, బాల బ్రహ్మచారి, వెంకటరెడ్డి, హుస్సేన్, మోహన్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్స్ ఇవ్వాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జీవో నెంబర్ 12 73 ద్వారా వివిధ సెంటర్లలో 12900 మంది ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేశారన్నారు. కానీ వారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అనాటి ప్రభుత్వం అందించడంలో విఫలమైందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే జీవోను పునః ప్రవేశపెట్టి తద్వారా ఆర్ఎంపి ,పి ఎం పి లకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. రానున్న బడ్జెట్లో తమ శిక్షణ కోసం నిధులను కేటాయించి తమ జీవితాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వయసుతో సంబంధం లేకుండా ఈ వృత్తిని కొనసాగిస్తున్న అందరికీ గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారు తమపై చేస్తున్న దాడులను నిలిపివేసి ఇప్పటివరకు పెట్టిన కేసులను ఎత్తివేయాలని పేర్కొన్నారు. తమ సమస్యలను విన్నమంత్రి 15 నుంచి 20 రోజుల్లో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి వేదిక ద్వారా సమస్యను తన దృష్టికి తెచ్చినందుకు మంత్రి తమను అభినందించారని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన సంఘాల నేతలు కూడ ఐకమత్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం గుర్తించాలన్నారు. కనుక ఈ ఉమ్మడి వేదిక ద్వారా ఆర్ఎంపి, పిఎంపీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం సాగుతూనే ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది..

## ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించింది



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలకు, తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ శాఖ భూములు సాధించారు. కంటోన్మెంట్ ను మిలట్రీ పరిధి నుండి మినహాయింపు తెచ్చారు. ?తాజాగా స్మార్ట్ సిటీల కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగింపు సాధించారు. పదేళ్లలో కేసీఆర్ చేయలేనిది, ఆరు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించారని అన్నారు. పనిమంతుడికి, మాటల మాంత్రికుడికి తేడా ఇదేనని అన్నారు. అభివృద్ధి పట్ల అంకితభావంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళు ్తందని అన్నారు. విపక్షాల విమర్శలకు ఆస్కారం లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలి అన్నారు. అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలి అన్నారు . అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సీ ని ప్రకటించాలి అన్నారు. పోటీ పరీక్షలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపైన ఎమ్మెల్సీ కోదండరాం వెంటనే స్పందించాలి అన్నారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి అమర్నాథ్ యాదవ్, జిల్లా బీజేవైఎం నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, హరి ప్రసాద్, సాయికుమార్, రాహుల్, సురేష్, పాషా, రాజు, శ్రీను, రాము, భరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో క్యాప్‌జెమినీ విస్తరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాప్‌జెమినీ చెన్నైలో అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తుంది. స్థానిక ప్రతిభకు సాధికారత కల్పిం చడంతో పాటు తమిళనాడులో ఆవి ష్కరణ, వృద్ధి, స్థిరత్వాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో కంపెనీ రాబోయే మూడేళ్లలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఐదు వేల సీట్లతో ఏప్రిల్ 2027లో ఇది పూర్తవుతుంది. క్యాంపస్ అధునాతన సమర్ధవంతమైన సాంకేతికతలను ఏకీకృతం చేస్తుంది. రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించనుంది. నిర్మాణ సమయంలో వర్షపు నీటి సేకరణ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఆధారితమైన ఈ గ్రీన్ క్యాంపస్ స్థిరమైన వ్యాపార పద్ధతుల పట్ల క్యాప్‌జెమిని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మూడు కోట్లు ఇవ్వనుంది. ఈ సందర్భంగా క్యాప్‌జెమినీ ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ విజయ్ చంద్రమోహన్ మాట్లాడుతూ చెన్నైలో మా కొత్త నిర్మాణాన్ని ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. పరిశ్రమ భవిష్యత్తును రూపొందించడంలో తమిళనాడులో ఆవిష్కరణ, స్థిరమైన వృద్ధిని స్థానిక ప్రతిభపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. కమ్యూనిటీల శ్రేయస్సును మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టీఆర్బీ రాజా మాట్లాడుతూ నగరంలో ఆఫీస్ స్పేస్ వేగవంతమైన వేగానికి రుజువుగా, టెక్నాలజీలో పెట్టుబడుల కోసం చెన్నై ప్రపంచవ్యాప్త గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయం మన స్థానిక ప్రతిభ నాణ్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. 2030 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే రాష్ట్ర దృష్టికి మరింత మద్దతునిస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఎంకే స్టాలిన్ కీలక పాత్ర పోషించారన్నారు. ఈ అత్యాధునిక సౌకర్యాల నిర్మాణాన్ని ప్రారంభించినందుకు క్యాప్‌జెమినీని అభినందిస్తున్నట్లు తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా : పన్నాడి రమేష్

### కెపి హెచ్ బి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పాటు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పన్నాడి రమేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షుడుగా పన్నాడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు నర్సిములు నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు స్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, చంద్రమౌళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులిగోళ్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ లో పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు అల్లాపూర్ డివిజన్ నివాసి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ కు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ మా మిత్రుడు, సోదరుడు, సేవా భావం కలిగి ఉన్నవాడు అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపును సంపాదించుకున్నటువంటి మా శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి మరొకసారి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి యాదవ్, అల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు, మీడియా మిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు



హైదరాబాద్: ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియాను ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మరియు ఫిట్ ఇండియా మూమెంట్స్ వారు గుర్తించారు. నీతి ఆయోగ్ భారత ప్రభుత్వం వారు ఆమోదించారు. మన తెలంగాణ క్రీడాకారులు “ఇండో నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ - 2024”కి ఎంపికయ్యారు. నేపాల్ రంగశాల స్టేడియం (పోఖారా)లో జూన్ 26, 27, 28, 29, 30 2024న నిర్వహించారు. ఖేలో భారత్ యూత్ గేమ్స్ అథ్లెటిక్స్, కరాటే, కబడ్డీ, సిలంబం, యోగా, ఫుట్‌బాల్, ఖోఖో, ఎయిర్ రైఫిల్ షూటింగ్, ఆర్చరీ, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, తైక్వాండో, నేపాల్ లో జరిగింది. తెలంగాణా రాష్ట్ర ఎయిర్ రైఫిల్ షూటింగ్ ప్లేయర్లు “ఇండో-నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024”లో 10మీ ఎయిర్ రైఫిల్ షూటింగ్ టార్గెట్- పీప్-సైట్ పాల్గొని వ్యక్తిగత, ద్వంద్వ జట్టు వంటి వివిధ విభాగాల్లో 6-బంగారు, 2 సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. ఇందులో చక్రత్ సాయిహన్సిక అండర్ 17 ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్‌కి 1-సిల్వర్ మెడల్, సర్దార్ అంగద్ సింగ్ సిద్ధూ అండర్ 17, ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్‌లో 1-సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.గుగ్లావత్ సురేందర్ - అండర్ 25, పిస్టల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ ద్యూ-టీమ్‌లో 1-గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. రాథోడ్ సంతోష్ అండర్ 30 లో బ్రేక్ బారెల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్ 1- సిల్వర్ మెడల్, బైరగోని అరుంకుమార్ - ఓపెన్ కేటగిరీ ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ , 1- ద్యూ-టీమ్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకుని సత్తా చాటారు.

## ఇసుక వేలం పాట కు రూ.3 లక్షల 57 వేలు

మేజర్ న్యూస్,నంగునూర్:-అక్రమంగా డంప్ చేసిన ఇసుకను మంగళవారం వేలం పాట నిర్వహించగా రూ.3 లక్షల 57 వేల 102 లు వచ్చాయని తహశీల్దార్ జి.సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం తెలిపారు .నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో కొందరు వ్యక్తులు అక్కెనపల్లి పెద్ద వాగు పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసి డంప్ చేయగా రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి గుర్తించిన విషయం తెలిసిందే.దాదాపు 190 ట్రిప్పుల ఇసుకను 19 మంది వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకుని వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు.వేలం పాటలో పాల్గొన్న వారు 50 శాతం
ముందే చెల్లించారన్నారు.మిగతా 50 శాతం చెల్లించగానే ట్రెజరీ లో జమ చేయడం జరుగుతుందన్నారు.ఇసుకను డంప్ చేసినవారే వేలం పాటలో పాల్గొన్నట్లు సమాచారం.

## వీధి కుక్కల సమస్యను పరిష్కరించండి మహాప్రభో

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెరుగుతున్న కుక్కలతో రోడ్లపైకి రావాలంటే జనాలు జంకుతున్నారు.గత కొన్ని రోజుల కింద గాంధీనగర్, బీరప్ప బస్తి, బాలాజీ నగర్, చర్చి బస్తి,పోచమ్మ బస్తీలలో వీధి కుక్కలు పలువురు పెద్దలు చిన్నలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీధి కుక్కలను కట్టడి చేయడంలో మున్సిపల్ అధికారులు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికుల వాపోతున్నారు. ప్రతి గల్లీలో నిరంతరం వీధి కుక్కలు సంచరిస్తున్నాయని పాదచారులు వాహనదారులు రోడ్లపై వెళుతుంటే అమాంతం మీద పడి దాడి చేస్తున్నాయని, రాత్రి వేళల్లో సైతం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సంచరించాల్సి పరిస్థితులు



నెలకొన్నాయంటున్నారు. వీధి కుక్కల నియంత్రణ బాధ్యత అధికారులపై ఉందని తక్షణమే మున్సిపాలిటీలోని వీధి కుక్కలను వేరే చోటికి తరలించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వాసులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు

### మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



పెద్ద శంకరంపేట : ప్రజలు అర్జీల ద్వారా ఇచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి సూచించారు. మంగళవారం ఆమె పెద్ద శంకరంపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి సమస్యలపై స్థానిక సిబ్బందితో చర్చించారు. మండలంలో పెండింగ్లో ఉన్న 24 సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మంజూరు కోసం ఉన్న ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు పంపాలని సూచించారు. విద్యార్థులకు ధ్రువపత్రాల సమస్య లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారితో సామరస్యంగా స్పందించాలని పేర్కొన్నారు. ఆమె వెంట తాసిల్దార్ గ్రేస్ బాయి, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ శరణప్ప తదితరులు ఉన్నారు.

## సిద్దిపేట హాఫ్ మారథాన్ ని విజయవంతం చేద్దాం

మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ : జులై 28న సిద్దిపేటలో జరిగే ఆఫ్ మారథాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిరుదొడ్డి ఎస్ ఐ పర్శరాములు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సిద్దిపేట 2వ ఎడిషన్ ఆఫ్ మారథాన్ గోడపత్రికలను సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ బాధ్యులు కాసరాజు,ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భైరయ్య, పోలీస్ సిబ్బంది కొమురయ్య, రేష్మా, సంధ్య,సాయిబాబా,కరుణాకర్ సంతోష్ లతో కలిసి గోడ పత్రికను మంగళ వారం రోజున ఆవిష్కరించారు. ఇట్టి హాఫ్ మారథాన్ లో 5, 10, 21.2 కిలోమీటర్ల కేటగిరీల్లో పోటీ లున్నాయని తెలిపారు.ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకొనివారు ఈ నెల 10 వరకు పూర్తి చేసుకోవాలని కోరారు.



## వేసవి కాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు... ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అటవీ హద్దులను నిర్ధారించుటకు , ఆక్రమణలను తొలగించుటకు ఫారెస్ట్ , రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23738 హెక్టార్ల అటవీ విస్తీర్ణం 77 ప్రాంతాలలో కలదని అన్నారు. అటవీ హద్దులను నిర్ధారించుటకు మరి ఆక్రమణల తొలగించుటకు అటవీ మరియు రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న అటవీ బ్లాక్ లను తగినట్లు నోటిఫై చేయుటకు వివాదాలను తొందరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ రికార్డులలో అటవీ బ్లాక్ లను చేర్చాలని అన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు మరియు వేసవికాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనాం భూములను పరిశీలించిన ఆర్డిఓ



రేగోడు సూర్య -మేజర్ న్యూస్: ఇనాం భూములను మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ బాల లక్ష్మి తో కలిసి మంగళవారం రేగోడు మండలం ఆర్. ఇటిక్యాల లో పరిశీలించారు. ఈ నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. నేడు బుధవారం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ లబ్ధిదారులకు రేగోడు లోని రైతు వేదిక వద్ద చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందని తహసిల్దార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఫెరోజ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని పదవి విరమణ సన్మాన సభలో పాల్గొన్న జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవయ్య పదవి విరమణ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని రాఘవయ్యని ఘనంగా సన్మానించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్,గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థిని అదృశ్యం



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండల పరిధిలోని చెట్ల గౌరారం గ్రామానికి చెందిన మంగలి రమ్య (19) అనే యువతి గత మూడు రోజుల నుండి కనిపించడం లేదని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న రమ్య గత నెల 29వ తేదీన కాలేజీకని ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఆయన చెప్పారు. ఎక్కడ వెతికిన ఆమె ఆచూకీ కనిపించకపోవడంతో అందిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రమాద వశాత్తూ చెరువులో పడి వృద్ధురాలు మృతి

మిరుదొడ్డి,మేజర్ న్యూస్: బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వృద్దురాలు మరణించిన ఘటన మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో మంగళ వారం రోజున చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గ్రామానికి సంబంధించిన పర్సా బీరవ్వ అనే వృద్ధురాలు ఈ నెల 1న మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మునిగి చనిపోయింది.దీనిపై స్థానిక ఎస్సై పరశురాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

